ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 13.05.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణాలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు సంఘటనల మినహా కొద్దిసేపటి క్రితం ప్రశాంతంగా ముగిసింది.
2. ఐదు లోక్ సభ నియోజకవర్గాల్లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకు ముగిసింది.
3. పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఈసారి కూడా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గింది.
4. ఆంధ్రప్రదేశ్లో మొత్తం 25 లోక్ సభ స్థానాలు, 175 అసెంబ్లీ స్థానాలకు ఈ రోజు జరిగిన పోలింగ్ ప్రత్యర్థి పార్టీల మధ్య చెదురుమదురు ఘర్షణల మినహా మొత్తం మీద ప్రశాంతంగా ముగిసింది.

LEAD POLLING

తెలంగాణ లోక్ సభ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు సంఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. ఐదు పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత 13 అసెంబ్లీ సెగ్మెంట్ లలో పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. మిగిలిన నియోజకవర్గాల్లో ఈ సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. అయితే 6 గంటలకు ఓటు వేసేందుకు క్యూలో వున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. కాగా, ఈ సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ శాతం 61.16 గా వుంది. అయితే ఎన్నో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కూడా ఈసారి హైదరాబాద్ లో పోలింగ్ శాతం తక్కువుగా వుంది. అనేక జిల్లాల్లో ఈ ఉదయం జల్లుల మధ్య పోలింగ్ ప్రారంభమైంది. రాత్రంతా వర్షం కారణంగా విద్యుత్ సరఫరా లోపించడంతో కొన్నిచోట్ల పోలింగ్ స్టేషన్లలో విద్యుత్ కు అంతరాయం కలిగింది. మరికొన్ని చోట్ల పోలింగ్ ప్రారంభంలో ఈ.వి.ఎమ్ లు మొరాయించాయి.

DESK

POLLING-MAOISTS

13 మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఈ సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ సెగ్మెంట్లు వున్నాయి. అదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని అసిఫాబాద్ సెగ్మెంట్, పెద్దపల్లి నియోజకవర్గంలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథనీలు, వరంగల్ నియోజకవర్గంలో గోపాలపల్లి సెగ్మెంట్, మహబూబాబాద్ జిల్లాలో ములుగు, పెనపాక, ఇల్లందు, భద్రాచలం సెగ్మెంట్లు, ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్లు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా వున్నాయి.

DESK

హైదరాబాద్ ఇంట్రో

హైదరాబాద్ లో ఈసారి కూడా తక్కువ శాతం పోలింగ్ నమోదైంది. హైదరాబాద్ – సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాల పోలింగ్ సరళిపై మా ప్రతినిధి లక్ష్మి అందిస్తున్న వివరాలు...

(వాయిస్ కాస్ట్)

ఎమ్.ఎస్.ఎల్

నల్గొండ

నల్గొండ లోక్ సభ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల సమయానికి 70 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. మా విలేకరి రామకృష్ణ అందిస్తున్న వివరాలు...

(సౌండ్ బైట్)

పిటిసి నల్గొండ

BOYCOTT

ఈరోజు లోక్ సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కొన్ని గ్రామాల్లో ఎన్నికలను బహిష్కరిస్తామని స్థానికులు బెదిరించారు. దీంతో ఆందోళనకు గురైన పోలింగ్ అధికారులు వారికి నచ్చజెప్పి, ఓటు వేయించారు. నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం సెగ్మెంట్ లోని బాల్మూర్ మండలం – మల్లారంలో క్వారీని ఆపివేయాలని ఎన్నో ఏళ్ళుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ స్థానికులు పోలింగ్ ను బహిష్కరించారు. అయితే అచ్చంపేట డి.ఎస్.పి, స్థానిక నాయకులు ఈ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఓటర్లకు నచ్చజెప్పి ఓటింగ్ చేయించారు. ఖమ్మం జిల్లా ఇంకూరు మండలం – రాయమదరం గ్రామంలో కూడా ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. తమ గ్రామం నుంచి ప్రవహించే ఎస్.ఎస్.పి కాలువపై

పక్కా వంతెన నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉదయం ఒక్క ఓటు కూడా పడకపోవడంతో ఎమ్.ఆర్.ఓ, ఎమ్.పి.డి.ఓలు గ్రామానికి చేరుకొని ఈ సమస్యను ఎన్నికల తరువాత రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెస్తామని వాగ్దానం చేశారు. దాంతో స్థానికులు ఓటింగ్ లో పాల్గొన్నారు. ఇలా ఉండగా, రంగారెడ్డి జిల్లా – షాద్ నగర్ కు చెందిన కొడిచెర్ల తాండాలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనందుకు నొచ్చుకున్న స్థానికులు ఓటింగ్ లో పాల్గొనలేదు. దీంతో అధికారులు వచ్చే ఎన్నికల కల్లా తాండాలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని వారికి నచ్చజెప్పి, ఓటు చేయించారు.

PTCs

CANTONNMENT

సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఈ సాయంత్రం 5 గంటలకు 41.88 శాతం పోలింగ్ నమోదైంది. బి.ఆర్.ఎస్ అభ్యర్థి, ఎమ్.ఎల్.ఏ లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆమె చెల్లెలు నివేదిత బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా ఈ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నారు.

DESK

ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ఈ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు తెలంగాణ పోలింగ్ పై ప్రత్యక్ష చర్చా కార్యక్రమం ప్రసారం చేస్తుంది. ఇందులో రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారు.

DESK

AP-POLLING

ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యర్థి పార్టీల మధ్య చెదురుమదురు ఘర్షణల మినహా మొత్తం 25 లోక్ సభ స్థానాల్లో, 175 అసెంబల్లీ స్థానాల్లో పోలింగ్ గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య ముగిసింది. ఈ

సాయంత్రం 5 గంటల వరకు 68 శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పులివెందులలో, తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉండవల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఓటు వేశారు. రాష్ట్రంలో అడపాదడపా హింసాత్మక సంఘటనల మధ్య పోలింగ్ ముగిసింది. కొన్నిచోట్ల వై.ఎస్.ఆర్.సిపి, టి.డిపి మద్దతుదారుల మధ్య ఘర్షణలు జరిగాయి. వామపక్ష తీవ్రవాద ప్రభావిత సెగ్మెంట్లైన అరకు, పాడేరు, రంపచోడవరంలలో పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకే ముగియగా, పాలకొండ, కురుప్పం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

DESK

PROMINENT VOTERS

ఈరోజు హైదరాబాద్ లో ఓటు వేసిన ప్రముఖుల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హర్యానా గర్నవర్ బండారు దత్తాత్రేయ, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తదితరులు వున్నారు. సుప్రంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవి గుప్తా కూడా ఓటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండగళ్ లో, మంత్రులు బట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావులు కూడా తమ స్వస్థలాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, బిజెపి ఎంపీ అభ్యర్థులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, డి.కె.అరుణ, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, బి.నర్సయ్య గౌడ్, కొండా విశ్వేశ్వరరెడ్డి, మాధవిలత, కాంగ్రెస్ కు చెందిన లోక్ సభ అభ్యర్థులు కడియం కావ్య, నీలం మధు, దానం నాగేందర్, వంశీ చందర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్.ఐ.ఎమ్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావులు తమ స్వస్థలాల్లో, చిత్ర ప్రముఖులు చిరంజీవి,

జూనియర్ ఎన్.టి.ఆర్, అల్లు అర్జున్, సినీ డైరెక్టర్లు శేఖర్ కమ్ముల, రాఘవేంద్రరావు, రాజమౌళి తదితరులు కూడా హైదరాబాద్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

DESK

KCR

ఈ లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ప్రాంతీయ పార్టీలు కీలక భూమిక పోషిస్తాయని బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖరరావు అంచనా వేశారు. సిద్ధిపేట జిల్లాలో స్వగ్రామం చింతమడకలో ఆయన ఓటు వేశాక మాట్లాడుతూ... బిజెపి సొంత నియమనిబంధనల బట్టి 75 ఏళ్లు వచ్చాక ఏ పదవి చేపట్టకూడదని అన్నారు. దీని ప్రకారం నరేంద్రమోది తన పదవి నుంచి దిగాలని అన్నారు.

DESK

COMPLAINT

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పోలింగ్ రోజున కొడంగల్ లో విలేకర్ల సమావేశం నిర్వహించి బిజెపికి ఓటు వేయరాదని  ప్రజలను కోరినట్లు ఆరోపిస్తూ తెలంగాణ బిజెపి శాఖ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసింది. ముఖ్యమంత్రి విలేకర్ల సమావేశం టీవీ ఛానెళ్ళలో ప్రత్యక్ష ప్రసారం అయిందని, ఇది ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు విరుద్ధమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు అన్నారు.

DESK

DIED

అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి కృష్ణ ఈరోజు గుండెపోటుతో మరణించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, నెహ్రూ నగర్

పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. గుండెపోటుకు గురైన ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించారని వైద్యులు ప్రకటించారు. కొత్తగూడెంలో చుంచుపల్లిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో కృష్ణ సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు.

PTC

CBSE

CBSE ఈరోజు 12వ తరగతి ఫలితాలను ప్రకటించింది. ఈ పరీక్షల్లో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సిబిఎస్ఈ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం 0.65 శాతం పెరిగిందని పేర్కొంది. 24 వేల మంది అభ్యర్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించగా, 1.16 లక్షల మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించారు. బాలుర కంటే బాలికలు 6.40 శాతం మేర ప్రతిభ కనబరిచారు. కాగా, పదో తరగతి పరీక్షల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 93.60 శాతం. బాలికలు 94.75 శాతం, బాలురు 92.71 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు సి.బి.ఎస్.సి వెబ్ సైట్లలో అందుబాటులో వున్నాయి.

NSD

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS EVENING BULLETIN DATED 13th MAY, 2024**

**SDP:JNR :BSR** **PAGE NO: 01.**

**K C R:**

BRS President K.Chandra Shekar Rao today claimed that regional parties would play the key role post the Lok Sabha elections. Speaking to reporters after voting at his native village Chintamadaka in Siddipet district he said that according to BJP’s own rule, no leader in the party could take up any position of attaining the age of 75. Accordingly, Modi has to step down, he said. 05 DESK

**COMPLAINT:**